తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
7 డిసెంబర్ 2025
పేజీలు : 08

# ప్రభుత్వ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 6, (జనంసాక్షి) :** ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి సేవలను పొందడం ప్రతి పౌరుడి హక్కు అని ప్రభుత్వ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి. జి.మధు, ఇన్స్పెక్టర్ లు ఎం.స్వామి, ఎన్.కిరణ్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 3వ తేది నుంచి 9వ తేదీ వరకు జిల్లాలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను పొందడం ప్రతి పౌరుడు హక్కు అని, దేశ పౌరులకు పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే 1064 నంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలు దోచుకొని దాచుకున్న అ'ధర్మా'రెడ్డి'

● హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి



**ఆత్మకూర్, డిసెంబర్ 6 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గాన్ని పది సంవత్సరాలు దోచుకున్న దొంగ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని డాక్టర్ కాళీ ప్రసాద్ రావు తో కలిసి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పేర్కొన్నారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలంలో బిజెపి పార్టీని బదనం చేస్తూ కొందరు నాయకుల ను డబ్బుతో కొని బిజెపి పార్టీలోని కొందరు చెల్లని ముగ్గురు బిజెపి నాయకులను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి పంపించి బిజెపి పార్టీపై బురద జల్లె ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా చల్లా ధర్మ రెడ్డి నీ పద్ధతి మార్చుకోవాలి మీకు సమానమైన ప్రతిపక్షంగా దేశంలోనే తిరుగులేని శక్తిగా ఎదిగిన భా జా పార్టీ అగ్రహానికి గురి కావాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. బి ఆర్ఎస్ పార్టీ మునిగే నావ లాంటిది మీకు మాకు పొత్తేంటి ఎందుకు మాపై దుష్ప్రచారం చేస్తున్నావు. ఓడిపోయి ఇంట్లో ఉండి తప్పుడు ప్రచారాలు చేస్తూ భా జా పై నిందలు వేస్తే నీ బిఆర్ఎస్ పార్టీని నియోజకవర్గంలోనే కనుమరుగు చేస్తాం. రాబోయే రోజులు భారతీయ జనతా పార్టీ ఏ అనేది నువ్వు గుర్తుపెట్టుకోవాలి తప్పుడు ప్రచారాలు చేసి స్థానిక ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేస్తే నిన్ను నీ బిఆర్ఎస్ పార్టీని నియోజకవర్గంలోనే భూస్థాపితం చేస్తాం. సత్తా మా భా జ ప పార్టీకే ఉంది అని గుర్తుపెట్టుకో అని జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు ఈర్సండ్ల సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు గట్టు వేణు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్మకూరు మండలం ఎన్నికల ఇన్చార్జి సిరంగి సంతోష్ స్థానిక నాయకులు భయ్యా రాజు బలవంతుల రాజు ఆచార్య పైడి సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు.




# న్యాయవాదులు అంబేద్కర్‌ను స్ఫూర్తి తీసుకొని ఉద్యమించాలి

● హన్మకొండ బార్ అధ్యక్షులు పులి సత్యనారాయణ..

**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 6 (జనం సాక్షి) :**భారత రాజ్యాంగ నిర్మాత, తొలి భారత న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని, న్యాయవాదులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని హన్మకొండ బార్ అధ్యక్షులు పులి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతినీ హన్మకొండ బార్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ హాల్లో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం బార్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఈ దేశంలో వేల ఏండ్లుగా అణచివేతకు, అంటరాని తనానికి, దోపిడీకి గురవుతున్న వర్గాల విముక్తి కోసం అంబేద్కర్ పోరాడన్నారు. మనిషిని మనిషిగా చూసే సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పరితపించి, మానవత్వ విలువలతో కూడిన గొప్ప భారత రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన కొనియాడారు. నిరంతరం దోపిడీకి అలవాటు పడిన కొన్ని ఆధిపత్య శక్తులు కులం, మతం పేరుతో రాజకీయాధికారాన్ని దుర్వినియోగం చేస్తూ..తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకుంటూ ఈ దేశ మూలవాసులైన బహుజనులను శాశ్వతంగా బానిసలుగా మార్చుకునేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైన బహుజనులు మేల్కొని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోలేకపోతే భవిష్యత్ లో అనేక ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు దుస్సా జనార్ధన్, బైరుపాక జయకర్, ముద్దసాని సహొదర్ రెడ్డి, గుడిమల్ల రవికుమార్, హన్మకొండ బార్ ప్రధాన కార్యదర్శి కొత్త రవి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చల్ల రాజేంద్ర ప్రసాద్, అంబేద్కర్, వెంకట్, దండు మోహన్, శ్రీనివాస్, కార్తీక్, కృష్ణస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

# నిర్మల్ లో ప్రశాంతంగా ముగిసిన డిఇడ్ పరీక్షలు

**నిర్మల్ రూరల్, డిసెంబర్06,(జనంసాక్షి) :** నిర్మల్ పట్టణంలోని లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా యందు జరుగుచున్న డి ఇడ్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం బోజన్న తెలిపారు. శనివారం 87 మంది విద్యార్థులకు గాను 77 మంది విద్యార్థులు హాజరుకాగా పదిమంది గైరాజరయ్యారు. ఈ పరీక్షలు ఈనెల మొదటి తేదీ నుండి ప్రారంభమయ్యాయి. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగినాయి. పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ ను సైతం ఏర్పాటు చేశారు .మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. పరీక్ష జరుగుతున్న సమయాలలో పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు జరిపి, చుట్టుపక్కల గల జిరాక్స్ సెంటర్లను మూసి వేశారు.

# ఎస్ఎస్‌టి చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 6 (జనం సాక్షి)** : పున్నేలు క్రాస్ వద్ద ఉన్న స్టాటిక్ సర్వైలెన్స్ టీం ( ఎస్ ఎస్ టి ) చెక్పోస్ట్ ను శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలు, ఎంసీసీ అమలు, వాహనాల పర్యవేక్షణ, అనుమానాస్పద రవాణా నివారణపై అధికారులు సక్రమంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారో లేదో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఎస్ ఎస్ టి చెక్పోస్ట్ కు సంబంధించిన రికార్డును పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రతిరోజు వాహన తనిఖీలు చేపడుతున్నారా అని కలెక్టర్ అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, నియమావళి ప్రకారం ప్రతి వాహనాన్ని నిఖార్సుగా తనిఖీ చేసి ఎలాంటి అనుమానాస్పద రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



చెన్నారావుపేట, డిసెంబర్ 6 (జనం సాక్షి): మృతురాలి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం పరామర్శించారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన పింగిలి రజనీకర్ రెడ్డి తల్లి ఇంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న ఆయన దశదినకర్మలో పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



చెన్నారావుపేట, డిసెంబర్ 6(జనం సాక్షి): నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్ లో చేరారు. మండలంలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ యువ నాయకులు మహమ్మద్ పాషా, బోడ స్వామిలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అమిరుద్దీన్, పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్య, పాపయ్య పేట సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పరి వీరస్వామి, ఖాజా పాషా, బోడ బాలు, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, డిసెంబర్ 6(జనం సాక్షి): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట శివానంద్ పాల్గొని మాట్లాడారు. దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవల గురించి తెలిపారు. అనంతరం సదరం సర్టిఫికెట్ క్యాంపులు అలవెన్స్ పొందడంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిని బైరి సరళ మాట్లాడుతూ విద్యాశాఖ తరపున అందిస్తున్న కృత్రిమ పరికరాలు, టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్, ఫిజియోథెరపీ క్యాంపులను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే దివ్యాంగ విద్యార్థులు పాఠశాలలకు రోజు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని సూచించారు. అనంతరం దివ్యాంగులకు పండ్లు, టిఫిన్ బాక్సులు, పెన్నులు ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాపమ్మ, పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు, ఐఇఆర్పి రాము, ఎమ్మార్సీ సీవో అశోక్, సిఆర్పి స్వామి, మెసెంజర్ యాదగిరి, దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రూపకర్తకు ప్రజాసంఘాల ఘన నివాళి



మహా ముత్తారం డిసెంబర్ 6 (జనం సాక్షి)మండల కేంద్రంలో డా బి ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి భారత రాజ్యాంగ రూపకర్తకు ప్రజాసంఘాల గల నివాళి అర్పించారు. శనివారం 69 వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు రామగిరి రాజు మాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో అంబేద్కర్‌కు అత్యంత ప్రాముఖ్యం ఉంది. దేశ జనాభాలో పది శాతం ఉన్న అగ్రవర్ణాల వారు, తొంభైశాతం ఉన్న అణగారిన వర్గాల ప్రజల మెడలక్కు బానిస సంకెళ్లు వేసి తరతరాలుగా వారితో వెట్టిచాకిరీ చేయించుకున్నారని అన్నారు. స్వాతంత్ర్యానంతరం ఇలాంటి పరిస్థితులను రూపుమాపి, దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను సరిసమానం చేసేందుకు కృషి చేసిన వ్యక్తి డా. బీఆర్ అంబేద్కర్. వర్ధంతి నేదుదళిత కుటుంబంలో జన్మించి, ఎన్నో కష్టాలు పడి, పోరాటాలు, త్యాగాలు చేసి భారత రాజ్యాంగం అనే గ్రంథాన్ని రచించిన ఒక విశిష్ట సంఘ సంస్కర్త'గా మాత్రమే నేటి పాలకులు అంబేద్కర్‌ను పరిమితం చేశారు. కానీ, అణగారిన వర్గాలకు ఏ లక్ష్యాలను సాధించుకో వాలని చెప్పాడో వాటిని నేటి పాఠ్యాంశాల్లో చేర్చకపోవడం దేశ అగ్రవర్ణ పాలకుల స్వార్థబుద్ధికి నిదర్శనంభారత ప్రజలందరి మధ్యా 'స్వేచ్ఛ, సమానత్వం, సోద రభావం, ప్రజాస్వామ్య, గణతంత్ర' భావాలు విరజిల్లాలని కలుగగని, ఆయా అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. ఒకపక్క బ్రిటిష్ పాలకులపై రాజీపడని స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూనే, మరోపక్క నాటి అగ్రవర్ణ నాయకులతోనూ అంతే స్థాయిలో తీవ్ర పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పీక కిరణ్. జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గ ఇంచార్జి కందుగుల రాజన్న, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు రామగిరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి లింగమళ్ళ శంకర్ బోట్ల నరేష్ పాల్గొన్నారు.

# హెూంగార్డులు పోలీసుశాఖకు బలమైన అండ



- అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
- భూపాలపల్లిలో ఘనంగా హెూంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): హెూంగార్డులు పోలీసుశాఖకు బలమైన అండ అని, వారు అంకితభావంతో విధులు నిర్వహి స్తూ ముందుకెళ్తున్నారని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం 63వ హెూంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి సన్మా నాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హెూంగార్డుల సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సందేశాన్ని అందించారు. భూపాలపల్లి జిల్లాలో మొత్తం 104 మంది హెూంగార్డులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు బలమైన అండగా నిలుస్తున్నారని, మన దేశంలో 1946లో బాంబేలో ఏర్పాటు చేసిన హెూం గార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని ఎస్పీ తెలియజేశారు. అత్యవసర పరిస్థితులలో స్పందన, బందోబస్తు విధులు, ప్రజా రక్షణ చర్యల్లో హెూంగార్డుల సేవలు అమూల్యం అని పేర్కొన్నారు. తనిఖీలు, చట్టం, సరళి నిర్వహణ, బందోబస్తు విధుల్లో ప్రతిభ కనబరిచిన 10 మంది హెూం గార్డులను ఎస్పీ ప్రశంసపత్రాలతో అభినందించారు. ఇటీవల మరణించిన హెూంగార్డ్ శంకర్ కుటుంబానికి రూ.15 వేల చెక్కును అంద జేశారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహి ంచిన వాలీబాల్, ఇతర క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, డిఎస్పీ సూర్యనారాయణ, సిఐ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, వెల్ఫేర్ హెూం గార్డ్స్ ఆర్ఐ పూర్ణచందర్, ఆపరేషన్ ఆర్ఐ కాశీరాం, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి, హెూం గార్డ్ సిబ్బంది, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గెలుపు బాటలో కొప్పూరు సర్పంచ్ అభ్యర్థి గద్ద కుమారస్వామి



భీమదేవరపల్లి డిసెంబర్ 06 (జనం సాక్షి)భీమ దేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో జరగ నున్న సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థిగా గద్ద కుమారస్వామి ప్రజల మద్దతును ఆకర్షిస్తున్నారు. గ్రామ సమస్యలపై అవగాహనతో పాటు రాజకీయ అనుభవం కలిగిన నేతగా ఆయనను గ్రామస్తులు స్వాగతిస్తుండటం గమనార్హం. ఇంటింటికి తిరిగి ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి వంటి ప్రాధాన్య అంశాల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానికులతో చెప్పుతున్నట్లు సమాచారం. కుమా రస్వా మి పర్యటనలకు గ్రామస్తుల మంచి స్పందన ఇస్తున్నారు. పలువురు పెద్దలు యువకులు ఆయనకు తమ మద్దతును ప్రకటిస్తున్నారు. గ్రామంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను మారుస్తారన్న నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ రాజకీయ పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటే గద్ద కుమారస్వామి గెలుపు అవకాశాలపై చర్చ జోరుగా సాగుతోంది. ఎన్నికలవరకు ప్రచార వేడి మరింతగా పెరిగే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు**

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 6 (జననంసాక్షి ):** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రకటనలో తెలిపారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోను ఎన్నికల కోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ పుర్రియ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిం చకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధి కారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.




## అంగరంగ వైభవంగా మహా పడిపూజ మహోత్సవం

**నగర సంకీర్తనలు భక్తుల నీరాజనాలు**

**హరి హరి క్షేత్రం అర్చకులు వెంకటేశ్వర్లు గురుస్వామి పర్యవేక్షణలో**

**పంచలింగాల శివాలయం సన్నిధానములు**



**ఆత్మకూర్, డిసెంబర్ 6 (జనంసాక్షి):** భారతదేశంలోనే ఏకైక దక్షిణముఖ పంచలింగాల శివాలయం లో హరిహర సుతుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజను వేద పండితులు హరిహర క్షేత్రం ప్రధాన అర్చకులు అనంతపద్మనాభయ శర్మ,అర్చకులు వెంకటేశ్వర్లు శర్మ సంతోష్ శర్మ గురుస్వామి వేద మంత్రోత్సర్లతో నిర్వహించారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాముల బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా పడిపూజ కు ముందుగా పంచలింగాల శివాలయములో పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించిన అయ్యప్ప మాల ధారణ దీక్షాపరులు, శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి దేవాలయం దేవాలయము నుంచి అయ్యప్ప మాలధారణ దీక్షాపరులు అయ్యప్ప స్వామితో నగర సంకీర్తన నిర్వహించారు. భక్తులు అడుగడుగునా మంగళహారతులు కొబ్బరికాయలు పండ్లు, మంచినీటి బిందెలతో తీసుకొని వచ్చి అయ్యప్పకు నీలారపించారు. మంగళ హారతిలిచి కొబ్బరికాయలు కోట్టి తనివి తీర అయ్యప్పను వేడుకున్నారు. మేళ తాళాలు భక్తి పాటలు ఆలపిస్తూ భజనలు చేస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలధారణ దీక్షాపరులు నగర సంకీర్తనలు నిర్వహించారు. పంచ లింగాల శివాలయం కు చేరుకొని పూజలు నిర్వహించి మహా పడిపూజ కార్యక్రమాన్ని వేద పండితులు ముందుగా అయ్యప్పకు పంచ అమృతాలు, గంధాభిషేకం, పన్నీరు, నారికేలా, కుంకుమ, బస్మా,అభిషేకాలు, నిర్వహించారు. కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆత్మకూర్ అంతా మారు మోగింది స్వామియే శరణమయ్యప్ప.... శరణు శరణు అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప.. అంటూ భక్తులు అయ్యప్ప నామ స్మరణతో భక్తులు తన్మయం చెందారు. నావ ఎక్కి పోతుంటే నావఅయ్యప్ప నావ సాగిపోతుంది అంటూ అయ్యప్ప భక్తులు పాడుతున్న పాటలకు భక్తులు పారవంశంతో పులకరించిపోయారు. ఈ మహా పడిపూజలో ఆత్మకూరు మండలం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి అయ్యప్ప మాల ధారణ దీక్షాపరులు పడి పూజలో పాల్గొని అయ్యప్ప అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శ్రీనివాస్ రెడ్డి, రేవూరి జయపాల్ రెడ్డి, కుక్కల చంద్రమోహన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి కళ్యాణ్, బిజెపి పరకాల నియోజకవర్గం కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ పలకల మంజుల, బి ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పాపని రవీందర్ తో పాటు గురు స్వాములు మాల ధారణ స్వాములు, ఆత్మకూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలి

**తొర్రూరు, డిసెంబర్ 6 (జనం సాక్షి):** ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టుపరిశ్రమ , ఉద్యానవన శాఖ జిల్లా అధికారి జినుగు మరియన్న ముఖ్య అతిథిగా విచ్చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలలర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జినుగు మరియన్న, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ లు మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విద్య, సమాన హక్కులు, న్యాయం, సామాజిక పురోగతి అనే విలువలను భారత సమాజంలో బలంగా నాటిన మహానుభావుడని, అణగారిన వర్గాలకు వెలుగు చూపిన మహోన్నత నాయకుడని, రాజ్యాంగాన్ని రచించే సమయంలో ప్రతి పౌరుని హక్కులు, మానవ విలువలు, స్వేచ్ఛను రక్షించేలా చేసిన కృషి అమోఘమని, అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి యువకుడు అనుసరించాలని అన్నారు. భారతదేశంలో సామాజిక సమానత్వం, మానవ హక్కులు, అక్షరాస్యత పెంపు వంటి రంగాల్లో అంబేద్కర్ గారి పాత్ర అపారమైనదని తెలిపారు. విద్య అన్నది వ్యక్తిని మాత్రమే కాదు, సమాజాన్ని కూడా మార్చగల శక్తి అని అంబేద్కర్ నమ్మి, తన జీవితకాలంలో ఎక్కువ సమయాన్ని పుస్తకాలతో గడిపి ప్రపంచ మేధావిగా నిలిచారని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలలో వెలుగులు నింపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ గారి ఆలోచనలు నేటి యువతకు అత్యంత సముచితమని, కావున విద్యార్థులు ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి, స్ఫూర్తి పొందాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో సేవాభావం, సామాజిక చైతన్యం పెంపొందించడం ప్రతి వాలంటీర్ సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లడే మహేందర్, అధ్యపకేతర బృందం ప్రదీప్, గౌరీ శంకర్, లక్ష్మణ్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జేమ్స్, శ్రీకాంత్, వీరన్న, నితిన్, నవ్య తదితరులు పాల్గొన్నారు.




## సర్పంచ్‌గా నామినేషన్ వేసిన పాత ముగ్దుంపురం రేషన్ డీలర్

**చెన్నారావుపేట, డిసెంబర్ 6 (జనం సాక్షి):** మండలంలోని పాత ముగ్ధంపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రేషన్ డీలర్ ఆకుల మనోహర స్వామి కవిత నామినేషన్ వేశారు. పాత ముగ్దం పురం గ్రామ సర్పంచ్‌బిసి జనరల్ కు రిజర్వ్ కావడంతో రేషన్ డీలర్ ఆకుల మనోర స్వామి కవిత ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. గ్రామంలో గత 28 సంవత్సరాల నుండి రేషన్ షాపును నడుపుకుంటూ మాకు ప్రతి నెల నెల వచ్చే నామ మాత్రపు కమిషన్లతో జీవనాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలతో సత్సంబంధాలను కలిగి సేవ చేస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజా పంపిణీని చేపట్టినట్లు తెలిపారు. ఇతర ఏ పార్టీల జెండా మోయకుండా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పని చేస్తున్నామని అయినా కూడా పార్టీ టికెట్ ఇవ్వలేదని మూడు పార్టీలు మారి డబ్బులున్న వారికి మాత్రమే కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం జరిగిందన్నాని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ గా బరిలో ఉంటున్నామని ప్రజలు గమనించి తమను ఆశీర్వదించాలని వేడుకున్నారు.



## మాధవ నగర్ కాలనీలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**అంబేద్కర్ చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించిన చిన్నారి**



**చెన్నారావుపేట, డిసెంబర్ 6 (జనం సాక్షి):** మండలంలోని ఎల్లాయగూడెం గ్రామం మాధవ్ నగర్ కాలనీలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రూపిక సుమన్, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ బాధ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన చిన్నారి...అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తుండగా మాధవ నగర్ కాలనీకి చెందిన ఒక ఏడాది వయసున్న చిన్నారి పాప అంబేద్కర్ చిత్రపటం వద్దకు వెళ్లి పూలు చల్లి నివాళులర్పించింది. ఈ సంఘటన అక్కడున్న వారందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. అనంతరం ఆ చిన్నారి పాపను ప్రతి ఒక్కరు అభినందించారు.

## ఉద్యమకారులకే సర్పంచ్ టికెట్ ఇవ్వాలి

**అదివాసీ విద్యార్థి సంఘం రాష్ట అధ్యక్షులు కొప్పుల రవి**

**అదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్**



**ఏటూరునాగారం,డిసెంబర్ 06(జనంసాక్షి).** మండల కేంద్రంలో అధివాసీ విద్యార్థి సంఘం అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరు అయిన ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎలక్షన్ లో సర్పంచ్ అభ్యర్థులగా ఏజెన్సీ గ్రామపంచాయతీ లో ఉద్యమకారులకే టికెట్ ఇవ్వాలి అని తెలియచేశారు. భారత దేశాని కి గ్రామలే వెన్నెముక అని, గ్రామాలు అభివృద్ధి పదంలో నడిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్ని రాజకీయ పార్టీలు కూడా ఉద్యమ కారులకి యువకులకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ, ఉద్యమకారులు తమ జీవితాలు త్యాగం చేసి అధివాసీ హక్కుల కోసం నిరంతరం జాతి కోసం కృషి చేస్తున్న యువకులకు టికెట్ ఇచ్చి గెలిపించుకొని బాధ్యత రాజకీయ పార్టీలదే అని కంతనపల్లి గ్రామ పంచాయితీ కి సర్పంచ్ గా నామినేషన్ వేసిన విద్యార్థి సంఘం జిల్లా ప్రెసిడెంట్ దబ్బగట్ల శ్రీకాంత్ చాలా అంకిత భావంతో పనిచేస్తూ ఎన్ని అడ్డంకులు ఎదురైన జాతి కోసం నిలబడిన వ్యక్తి, అలాగే 2018, 2023 అసెంబ్లీ ఎలక్షన్ లో సీతక్క గెలుపు కోసం ఎంతో కృషి చేశాడు. అతనికి అధికార పార్టీ టికెట్ ఇవ్వాలని సంఘం నుంచి డిమాండ్ చేశారు.

# డా.బిఆర్ అంబేద్కర్ ని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలి

## పుల్ల మల్లయ్య



**చిట్యాల, డిసెంబర్ 06( జనం సాక్షి):**మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగెందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు దొడ్డి కిష్టయ్య లు మాట్లాడుతూ. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఉద్యమ స్ఫూర్థితో అంటరాని పోవాలని , కులాలు నిర్మూలన కావాలని మనుష్యులు అందరు సమానమనే భావనతో విద్య ఏ ఒక్కరి సొత్తు కాదని చాటిచేప్పిన మహనీయుడు, ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించి, ప్రపంచ దేశాలలో గుర్తింపు పొందిన గొప్ప న్యాయ కోవిదుడన్నారు మనకు అందించిన రాజ్యాంగంలో ప్రజలకు మహిళలకు అనేక హక్కులను , రిజర్వేషన్లు కల్పించిన దేవుడన్నారు. దళిత బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అంబేద్కర్ ని కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఆ మహనీయుని అడుగు జాడల్లో నడవాలని,ప్రతి ఒక్కరికి 18 సంవత్సరాల నిండిన వారికి ఓటు హక్కు కల్పించారని తెలిపారు. మనం స్వేచ్ఛగా జీవిస్తూ సమానత్వంతో కలిసి ఉండాలని ఆ మహనీయుని ఆలోచనలు సిద్ధాంతాలు భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తూ గ్రామ గ్రామాన ఆయన ఆశయాలు కొనసాగించుటకు కృషి చేయాలని కోరారు. ఈ దేశం కోసం మనకోసం తన కుటుంబాన్ని తన పిల్లలను త్యాగం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. ఆ మహనీయుని ప్రజలు నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్,పుల్ల ప్రభాకర్,మండల సీనియర్ నాయకులు ధబ్బేట రమేష్,విగ్రహం దాత కట్కూరి నరసయ్య, కాట్కూరి మొగిలి,మండల మాజీ అధ్యక్షులు సరిగోమ్ముల రాజేందర్,మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు,శీలపాక ప్రణీత్ గుర్రపు రాజమౌళి, ఏకు కిషన్, గుర్రపు శంకర్, సాదా స్వామి,శనిగరపు మొగిలి,సరిగోమ్ముల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయూ నేతలను సత్కరించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 6 (జనం సాక్షి) :**హనుమకొండ నూతనంగా ఎన్నికైన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా సత్కరించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టులు గడ్డం రాజిరెడ్డి, వల్లాల వెంకటరమణ ,తోట సుధాకర్,సంగోజు రవి, టీయుడబ్ల్యూజె (ఐజేయూ) వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీరాం రాంచందర్,మట్ట దుర్గాప్రసాద్ లను శాలువాలతో సత్కరించి మెమోంటో లు అందించి సన్మానించారు. యూనియన్ కు విశేష సేవలందించి నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా పదవీకాలం పూర్తి చేసుకున్న నల్లాల బుచ్చిరెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్యలు మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం పనిచేస్తున్న నేతలకు పదవులు రావటం అభినందనీయమని అన్నారు. ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కేవిరహత్ అలీ, రాంనారాయణ నాయకత్వంలో రాష్ట్రంలో జర్నలిస్టుల అభ్యున్నతి కోసం కోసం పనిచేస్తున్న యూనియన్ టీయుడబ్ల్యూజె (ఐజేయూ) మాత్రమేనని అన్నారు. క్లబ్ లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్,ఉపాధ్యక్షుడు కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, జాయింట్ సెక్రెటరీలు వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు ఎండీ నయీంపాషా,విజయరాజ్, ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, నాయకులు సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్రప్రసాద్,సంపత్ రావు,ఉస్మాన్ పాషా,పి.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఉసురు తగిలిందంటూ బాణా సంచా పేల్చిన రైతులు

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 6 (జనం సాక్షి) :**తమ భూములకు సరైన పరిహారం అందజేయకుండా అడ్డుకున్న అదనపు కలెక్టర్ వెంక ట్ రెడ్డి కి మా ఉసురు తగిలిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని దామెరకు చెందిన నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.నిన్న రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి రైతులను చాలా ఇబ్బంది పెట్టాడని వాపోయారు. భూ పరిహారం విషయంలో మా వినతిని కనీసం పట్టించుకోలేదన్నారు. ఇన్ని రోజులకు మా రైతుల ఉసురు తగిలిందనిగ్రీన్ ఫీల్డ్హైవే రైతులు సంబరాలు చేసుకున్నారు



# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా



**నడికూడ, డిసెంబర్ 6 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రానికి చెందిన తాళ్ళ జ్యోతి రమేష్ ముదిరాజ్ స్థానిక సంస్థ ఎన్నికలలో ఐదో వార్డ్ మెంబర్ గా పోటీ చేస్తున్నారు.వార్డు ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో వార్డ్ మెంబర్గా నామినేషన్ పత్రాలు సమర్పించి బరిలో నిలిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ ఇంటి బిడ్డగా కష్టసుఖాలలో పాలుపంచు కుంటానాని,ఉన్న ఊరు,వార్డు ప్రజల సమస్యలే తన సమస్యగా భావించి ఐదవవార్డు అభివృద్ధే లక్ష్యమని, ఎప్పటికప్పుడు ప్రజల మధ్యలో ఉండి సమస్యలు విని పరిష్కరిస్తానని, వార్డును తీర్చిదిద్దేందుకు అందరి సహాయ సహకారాలతో సమష్టిగా ముందుకెళ్దామని తాళ్ళ జ్యోతి రమేష్ ముదిరాజ్ అభ్యర్థించారు.

# నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలి

## మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.



**డిసెంబర్ 06(జనంసాక్షి).**మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దల పునరుద్ధరణ, జాతర అభివృద్ధి పనులను, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.శనివారం ఎస్ఎస్ తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, ప్రధాన ద్వారానికి సంబంధించిన భారీ రాతి స్తంభాలను వాటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోపు పనులను పూర్తి చేయాలని, అవసరం అయితే అదనపు సిబ్బందిని, యంత్రాలను ఉపయోగించి పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. జాతర సమయంలో కోట్లాది మంది భక్తులు వనదేవతల ను దర్శించుకోవడం కోసం వస్తూ ఉంటారని, దర్శనానికి పంపే సమయం లో క్యూలైన్స్ అతి ముఖ్యమని, క్యూ లైన్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను పూర్తిచేయాలని ఆదేశించారు.జాతర సమీపిస్తున్న నేపథ్యంలో రహదారుల నిర్మాణం పనులలో వేగం పెంచాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన గడువులోపు అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 06 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రోజును పురస్కరించుకొని ఆలయకార్యనిర్వా హణాధికారి బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో శ్రీస్వామి వారి వార కల్యాణ ము వేదమంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వ హించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ అనంత రం అన్నప్రసాదవితరణ కార్యక్రమంచేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమా చార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణ, మహేష్, రాజశేఖర్, అన్నప్రసాద దాతలు దేవులపల్లి కృష్ణ చైతన్య – శ్రియ,గోనగోపిరాజు మల్లికార్జున్ రావు –రమాదేవి, గుండపనేని చంద్రశేఖర రావు – దీపికమీసాల ఉర్మేందర్ – మౌనిక, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేస్తాం

## జంగిటి సంగీత విద్యానాథ్



**బచ్చన్నపేట డిసెంబర్ 6 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిగుతానని కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జంగిటి సంగీత విద్యనాథ్ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలం దరూ ఆశీర్వదించి గ్రామ సర్పం చిగా గెలిపిస్తే జనగామ జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని గ్రామంలోని డ్రైనేజీ. వీధిలైట్లు. త్రాగునీరు ముఖ్యంగా కోతుల బెడద కుక్కల నుండి వచ్చే ఇబ్బందులను నివారిస్తానని ఆమె అన్నారు

# పల్లెల్లో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం

## జర్నలిస్ట్ చింతల కిష్ట స్వామి



**చిట్యాల, డిసెంబర్ 06( జనం సాక్షి):**రెండో విడత సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ పల్లెల్లో రాజ కీయం ఊపందుకుంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితమైనప్పటికీ ప్రధాన పార్టీలు ప్రతిష్టా త్మకంగా తీసుకుంటున్నాయి. పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు స్థానాల అభ్యర్థులకు గుర్తులు కేటా యించడంతో ప్రచారంలో దూసుకెళ్తున్నా రు. సర్పంచ్‌గా ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో కుల, యువజన, మహిళా సంఘాలను కలుపుకొని ముందుకెళ్తున్నారు. పలు తాయిలాలు ఇస్తూ వారి ని ప్రసన్నం చేసుకుని పనిలో నిమగ్నమయ్యారు. ఈనెల 14న జరిగే ఎన్నికల్లో భారీ పోలింగ్ జరిగేలా ప్రణాళికలు వేస్తున్నారు. ఉద్యోగరీత్యా ఇతర గ్రామాలు, పట్టణాల్లో ఉంటున్న ఓటర్లు సహా తమ బంధువులు, అనుచరులను గ్రామాలకు రప్పించేందుకు ప్రైవేట్ బస్సులు, కార్లు, ఇతర వాహనాలను సమకూర్చి వారి ఓటర్లను రాబట్టుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. పో టీలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మద్ధతుదారులు బరిలో ఉన్నా.. గ్రామాల్లో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటాపోటీ నెలకొన్నది. ఆయా పార్టీల ముఖ్యనేతలు తమ రులై సర్పంచ్, వార్డు సభ్యుల గెలుపుకోసం వ్యూహాలు రచిస్తున్నారు.

### పొద్దూ.. మాపు.. ఓటర్లకో దండం..

గ్రామాల్లో ఉదయం 9 గంటలు దాటిందంటే జనం వ్యవసాయ పనులు, కూలి పనులకు వెళ్తుంటారు.. దీంతో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ పడుతున్న అభ్యర్థులు పొద్దుగాల, మాపటీలి ఇండ్లలోకి వెళ్లి అన్నా.. అక్కా.. వదిన.. బావ.. మామ అంటూ వరుసలు కలిపి దండం పెట్టి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. వృద్ధులు.. వయస్సులో పెద్దవాళ్ల కాళ్లు మొక్కి.. రెండు చేతులు పట్టుకొని మరీ ప్రాధేయపడుతున్నారు. ఉదయం 6 నుంచి 9గంటల వరకు ఒక విడత.. సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మరో విడత ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం



**ములుగు ప్రతినిధి,డిసెంబర్ 06(జనంసాక్షి).**గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు.తొలి విడతగా ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం మండలాలలో ఈ నెల 11న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో, ఆయా మండలకు కేటాయించిన ఆర్ఓ, ఏఆర్ఓ, పిఓ లకు ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం మండల కేంద్రాల్లో వేరు వేరుగా శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమయ పాలనను పకాగా పాటిస్తూ, అప్రమత్తతో ఎన్నికలు నిర్వహిస్తే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా ప్రణాళి కాబద్ధంగా వ్యవహరించాలని, పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తతో వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఆర్ఓ లు తమ బృందంలోని ఎన్నికల సిబ్బంది అందరికీ నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అప్పుడే ఎక్కడ కూడా తప్పిదాలకు తావు లేకుండా సజావుగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయగల్గుతారని అన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా తగినంత కోరం ఉందా లేదా అన్నది పరిశీలించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని సదుపాయాలను పరిశీలించుకోవాలని, ఓటింగ్ కంపార్ట్ మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. శిక్షణా తరగతులలో సూచించిన అంశాలను ఆకళింపు చేసుకుని, విధిగా పాటించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు "నోటా" సింబల్ ను కూడా తప్పనిసరిగా సరిచూసుకోవాలని అన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, ఆర్ఓ లు, ఏఆర్ఓ లు, పిఓ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే వారికి మా మద్దతు

## సీపీఎం జిల్లా అధ్యక్షుడు దావూద్



**ఏటూరునాగారం,డిసెంబర్ 06(జనంసాక్షి).**ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసే సత్తా ఉన్న కాకులమర్రి శ్రీలత లక్ష్మీనర్సింహారావు కు మా పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సీపీఎం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం దావూద్ మాట్లాడుతూ ఏటూరునాగారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు సతీమణి శ్రీలత సర్పంచ్ పోటీలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజల పరిపాలనకు అర్హులైన వ్యక్తులు శ్రీలత అని అన్నారు. ఆమె గెలుపుకోసం మా పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిగా సహకరిస్తారన్నారు. గ్రామంలోని సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కోరారు. సర్పంచ్‌గా పోటీ చేస్తున్న నాకు సీపీఎం పార్టీ నాయకులు పూర్తిగా మద్దతు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా తనవంతుగా కష్టపడి పనిచేస్తానని బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత అన్నారు. సర్పంచ్ ఎన్నిక పూర్తి కాగానే అభివృద్ధి పనులపై దృష్టి పెడుతామన్నారు. గ్రామ పంచాయతీ ప్రక్షాళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, వంగరి సుధాకర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 69వ వర్ధంతి



**భీమదేవరపల్లి డిసెంబర్ 06(జనం సాక్షి)** భారత రాజ్యాంగ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోనిఅంబేద్కర్ కూడాలి వద్ద శనివారం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్ నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ మన దేశ ప్రజలకు సమానత్వం హక్కులు కల్పించేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజులు అహర్నిశలు శ్రమించి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించారు. ఆయన కుటుంబాన్ని కోల్పోయినా దేశ ప్రజలే తన కుటుంబమని భావించి సేవచేశారు. అని పేర్కొన్నారు. అంబేద్కర్ ను కించపరుస్తూ మాట్లాడే కొన్ని వర్గాలను ఆయన తీవ్రంగా ఖండించారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా లాస్ ఏంజెల్స్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరిగిందని ప్రపంచం అంబేద్కర్ ను గౌరవిస్తుంటే మన దేశంలో అవమానకర వ్యాఖ్యలు రావడం బాధాకరమన్నారు. అంబేద్కర్ వర్ధంతి జయంతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబాసాహెబ్ చేసిన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధి తూముల సదానందం,రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్,జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్,ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి, వేముల జగదీశ్,కండె చిరంజీవి,తాళ్లపెల్లి ఐలయ్య, శ్రీనివాస్, వీరస్వామి,గొర్రె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మేధావి వర్ధంతి వేడుకలు



**బచ్చన్నపేట డిసెంబరు 6 ( జనం సాక్షి):** ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఉపాధ్యక్షులు మల్యాల బాల నరసయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడి అందరూ సమానత్వంగా ఉండాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించిన మహా మేధావి అంబేద్కర్ అని అన్నారు. ఆయన చేసిన పనులను గుర్తించి ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోనే మనుషులను ప్రభావితం చేసే వ్యక్తి అని కొని ఆడారు రాజ్యాంగ రక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమల యాదగిరి. రిటైర్డ్ ఉపాధ్యాయులు మంచాల వెంకటయ్య. తేలు కంటి శ్రీనివాస్. పంబాల మల్లేష్.సనాది క్రాంతి కుమార్. కక్కర్ల గణేష్. మల్యాల హరికుమార్. కామిడి సిద్ధారెడ్డి.నవీన్. ఎండి షాప్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన

## ముదిరాజ్ సంఘం నాయకులు



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 06 ( జనం సాక్షి ) :** చిల్పూరు మండలంలోని పల్లగుట్ట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎనగందుల నరసిం హారెడ్డి గెలుపుకై శుక్రవారం ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్య క్షుడు నీల గట్టయ్య ముదిరాజ్, జిల్లా మత్స్య కార్మిక పారిశ్రామిక సహకార సొసైటీ చైర్మన్ నీల రాజు ముది రాజ్ ఆధ్వర్యంలో ముదిరాజులు మద్దతుతెలిపి ముది రాజ్ కాలనీలో ప్రచారం నిర్వహిం చారు. ఈసందర్భంగాచిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థా న చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా మత్స్య కార్మిక పారిశ్రా మిక సహకార సొసైటీ చైర్మన్ నీల రాజు, ముది రాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో బలపరిచిన కాంగ్రెస్ పార్టీఅభ్య ర్థులను అత్యధికమెజార్టీతో గెలిపించుకోవాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముది రాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**శ్రీరాంపూ ర్(జన ంసాక్షి):** ఏరియా సింగరేణి జీఎం కార్యాలయంలో బాబాసాహేబ్ అం బేద్కర్ 69వ వర్ధ ంతి ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం శ్రీనివాస్,ఎస్సీ లైజన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్,ఉద్యోగులు కార్యాల యం ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం సత్యనారాయణ,ఏజీఎం ఫైనాన్స్ సుమలత, ఉద్యోగుల సంఘం బ్రాంచి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,ఎస్సీ లైజన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, డీజీఎం (పర్సనల్)అనిల్ కుమార్,ఎస్టీ లైజన్ ఆఫీసర్ గుండే రావు,జీఎం కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుక



**మంగపేట డిసెంబర్ 06(జనంసాక్షి)**న్యాయకోవిదుడు, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి ఐన డాక్టర్ బీమ్ రావ్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం మండలశాఖ అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ వాదులు, ఇతర కుల సంఘాలు నాయకులు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక న్యాయ కోవిదుడు, గొప్ప ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు అలాగే భారత రాజ్యాంగం నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల వ్యవస్థాపకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మంగపేట అంబేద్కర్ విగ్రహ ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, అంబేద్కర్ సంఘం సలహాదారులు పూజారి సురేందర్, జిల్లా నాయకులు లంజపెల్లి ముత్యాలు, కర్రి నాగేంద్ర బాబు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, విజయరావు, అంబేద్కర్ వాదులు నల్లూరి పద్మారావు, పప్పు వెంకటరెడ్డి, ఆదర్శ ప్రసాద్, మెడిపెల్లి వెంకటేశ్వర్లు, చింత సుబ్బు, తుక్కని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి



**పర్వతగిరి,డిసెంబర్6( జనం సాక్షి ):** పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని సర్పంచ్ అభ్యర్థి చిన్నపాక శ్రీనివాస్, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్థానిక ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు టిఆర్ఎస్ గ్రామ, మండల పార్టీ ఆధ్వర్యంలో కల్లెడ గ్రామ చివర ఉన్న డి.సి.సి.బి బ్యాంకు నుండి గ్రామ చౌరస్తా వరకు డప్పు చెప్పుళ్లతో కోలాటం టీం వారిచే 'ఉంగరం' గుర్తుకే మన ఓటు అంటూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించగా! ఈ ర్యాలీలో స్థానిక మహిళలు యువతీ యువకులు స్వచ్ఛందంగా భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము 420 హామీలు ఇచ్చి ఒకటి కూడా అమలు చేయకుండా ప్రజల్ని మభ్యపెడుతున్నారని తెలిపారు. కల్లెడ గ్రామంలో టిడిపి, టిఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చి రెండు సంవత్సరాలు అయినా కానీ ఇంతవరకు గ్రామంలో ఏమైనా పనులు జరిగాయని ప్రజల్ని ప్రశ్నించారు. అందుకనే టిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిన్నపాక శ్రీనివాసును భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి, మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో గతంలో ఏ సర్పంచ్ చేయని విధంగా 2013 నుండి 2018 వరకు తను సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కాలంలో పలు అభివృద్ధి పనులు చేశానని ప్రధానంగా గ్రామంలో సిసి రోడ్లు, మంచినీటి సౌకర్యము, స్మశాన వాటిక, బతుకమ్మ తల్లి విగ్రహము, కమిటీ హాళ్ళనిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, ప్రతి పండక్కి మహిళల కళ్ళల్లో ఆనందం చూడడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పుకొచ్చారు. తన పదవీకాలం అనంతరం ఐదు సంవత్సరాల కాలంలో వచ్చిన సర్పంచ్ ఏం చేశారో ఒకసారి ఓటర్లు గుర్తు చేసుకోవాలని కోరారు. ఈ కాలంలోనే తనకు ఉపసర్పంచ్ అవకాశం ఇస్తామని, తన భార్య సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నుండి విరమించుకోవాలని, అన్ని పనులు అయిపోయిన తర్వాత మోసం చేసిన విషయాన్ని ఓటర్లు గమనించాలని కోరారు. నాటి అదృశ్య శక్తే (పెద్ద పిచ్చోడని ప్రజలు గుసగుసలాడుతున్నారు) నేడు ప్రత్యేక వార్డు సభ్యులను బరిలో నిలిపారని, గ్రామంలో నా వెంట ఎవరూ రాకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు గమనించి, ఈ ఐదు అవకాశం కల్పించాలని ఏడుస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి ముస్తఫా, యువకులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రీసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం




**పర్వతగిరి,డిసెంబర్ 6,(జనం సాక్షి)**2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకుసంబంధించి ప్రీసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం శనివారం రోజు పర్వతగిరి హై స్కూల్ లో ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్య రాణి,జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి,ఆర్ డి ఓ, మండల స్పెషల్ ఆఫీసర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూగ్రామ పంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రీసైడింగ్ అధికారులు అత్యంత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎవరి పట్లనూ పక్షపాతం లేకుండా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలు,బ్యాలెట్ బాక్సుల నిర్వహణ,ఓటర్లకు సరైన మార్గదర్శనంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో అందించిన సూచనలను కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజు ఎదురయ్యే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరిస్తే ఎన్నికలుశాంతియుత వాతావరణంలో నిర్వహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయక్,ఎమ్మార్వో వెంకట స్వామి,ఎంపీవో శేషు,ఎం ఈ ఓ లింగారెడ్డి,ఎన్నికల శాఖ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు మరియు ప్రీసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

### బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మహదేవపూర్ డిసెంబర్ 6 (జనంసాక్షి )** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ ఇస్తున్న ఆ పార్టీ నాయకులు . రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీ ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో చేరికలు మొదలైనవి. శనివారం రోజున ఉమ్మడి పలిమెల మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జువ్వాజి తిరుపతి. పలిమెల మాజీ సర్పంచ్ పుష్పలత దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు.
భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు. జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ సమక్షంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు. మహదేవపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కకం అశోక్. పలిమెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండెవేయిన చిన్నన్న. యూత్ అధ్యక్షులు రాజేందర్. పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ముస్లిం సోదరులకు హామీలు



**పర్వతగిరి డిసెంబర్ 6 :(జనం సాక్షి)**సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లా పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చీదురు శంకర్ ముస్లిం సోదరులకు అమ్మదీయమైన హామీలు( కబ్రిస్తాన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం) నిరుపేద కుటుంబాలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సారథ్యంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ప్రభుత్వ పరంగా వచ్చే ప్రతి ఒక్క పథకాన్ని ముస్లిం, మైనార్టీ సోదరులకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ముస్లిం సోదరులు కుల పెద్దలు పాల్గొన్నారు

# అంబేద్కర్‌కు నివాళ్ళు అర్పించిన

### జెడ్పి హెచ్ ఎస్ పర్వతరిగి ఉపాధ్యాయులు



**పర్వతగిరి: డిసెంబర్ 6: (జనం సాక్షి)**నేడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భ ంగా పర్వతగిరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల వదిలిన అనంతరం సాయంత్రం 5 గంటలకు పర్వతగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ పర్వతగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ మాట్లాడుతూ అస్పృశ్యత అంటరానితనాన్ని నిర్మూలించడానికి జీవితాంతం కృషిచేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. దృఢమైన రాజ్యాంగాన్ని ఈ దేశానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మౌనిక, పరుషరాములు, అనిల్, రమేష్ బాబు, ప్రశాంత్, శ్వేత, సరిత ఎమ్మర్సి సీ ఓ జయరాజ్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈశ్వర చారి మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ

**పరకాల, డిసెంబర్ 6 (జనం సాక్షి):**తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల కోసం ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వర చారి మృతి పట్ల బీసీ సంఘాలు సంతాపం తెలియజేశాయి. శనివారం రోజున పరకాల పట్టణంలో విశ్వకర్మలు, స్వర్ణకారులు, బీసీ సంఘాల ప్రతినిధులు భారీ కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మౌనం పాటించి సాయిశ్వర చారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు.

# నెన్నెలలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**బెల్లంపల్లి, డిసెంబర్ 6, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందరరేగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ రూపకర్త అని అన్నారు. అంబేద్కర్ క ృషి వల్లే నేడు దళిత, గిరిజనులు సమాజంలో ఒకస్థాయిలో జీవించగలుగుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు దుర్గం మల్లేష్ నేత, గట్టు బానేష్, గొర్లపల్లి మహేష్, దుర్గం క ృష? స్వామి, గట్టు శివలింగు, ప్రవీణ్, నేతకానీ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**నస్పూర్ (జనంసాక్షి):**అణగారిన దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి కొరకు పాటుపడిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఎస్ సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్,మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ అన్నారు.అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా యూత్ జిల్లా అధ్యక్షుడు బింగి సదానందం అధ్యక్షతన నాయకులు సిసిసి కార్నర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి విజ్ఞాన సూర్యుడు,భారత రాజ్యాంగ పితామహుడు న్యాయ కోవిదుడు,సామాజిక ఉద్యమ నాయకుడు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రతిరోజు స్మరించుకుంటూ,వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నస్పూర్ ఏరియా అధ్యక్షులు మామిడి యూత్ నాయకులు ప్రజ్వల్ నరేష్ పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కృషి

## ప్రజల్లో నమ్మకం భరోసా కోసం ఫ్లాగ్ మార్చ్

## మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్



**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 6 (జనంసాక్షి)**రాబోయే పంచాయతీరాజ్ ఎన్నికలు నేపథ్యంలో, మంచిర్యాల జిల్లా జన్నారం పోలీస్ స్టేషన్ పోనాకల్ గ్రామం లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ మార్చ్ లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పోలీస్ అధికారులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రజల్లో నమ్మకం పెంపొందించడం , శాంతి భద్రతలు కాపాడడం , ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధిం చడం లక్ష్యంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి , ఎన్నికల నియమాలను పాటించి, మీ గ్రామాల్లో చట్ట వ్యతిరేకమైన, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో , గందరగోళం స ృష్టించడం, బెదిరింపులకు పాల్పడటం, గొడవలకు పాల్పడడం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్వేచ్ఛాయుత , నిష్పక్షపతంగా, శాంతియుత ఎన్నికలు నిర్వహించడానికి కట్టుబడి ఉంది , అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ రమణ మూర్తి, జన్నారం ఎస్ ఐ అనూష, దండేపల్లి ఎస్ ఐ తైసినోద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ డిసెంబర్6( జనంసాక్షి):** ఇచ్చొడ మండలంలోని సాత్ నంబర్ వద్ద 44వ నంబర్ హైవే రోడ్డు పై శనివారం రోజున ఇంద్రవెల్లి నుండి కుంటాల వెళ్తున్న కారును కంటైనర్ వెనకనుంచి ఢీ కొట్టింది. అటుగా వెళు న్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘటన స్థలానికి చేరుకొని తక్షణమే అంబులెన్స్ ను పిలిపించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు ధైర్యం నింపారు.వీరి వెంట నాయకులు తుల శ్రీనివాస్ శ్రీధర్ రెడ్డి సుధాకర్ దేవేందర్ రెడ్డి రాథోడ్ రమేష్ తదితరులు ఉన్నారు.

## నామినేషన్ పత్రాలను పరిశీలించిన ఎంపీఓ



**నడికూడ, డిసెంబర్ 6 (జనం సాక్షి)**:నడికూడ మండలం పులిగిల్ల గ్రామ పంచాయతీ కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని శనివారం ఎంపీఓ మార్గవి సందర్శించారు. స్థానిక అధికారులతో ఎంపీఓ మాట్లాడి నామినేషన్ పత్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలను చేశారు. కార్యక్రమంలో ఆర్వో జ్ఞాన ప్రసూనాంబ, ఏ ఆర్ ఓ అచ్చ సుదర్శన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపై బైఠాయించి టీఆర్పీ నేతల నిరసన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**తెలంగాణ రాజాృధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న అక్రమ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తూ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డును దిగ్బంధించారు. ఈ సందరరేగా రవి పటేల్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ 42 శాతం, విద్య, ఉపాధి, రాజకీయ హక్కుల కోసం అలుపెరగక పోరాడుతున్న తీన్మార్ మల్లన్నను పోలీసులు శనివారం గ ృహ నిర్బంధం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు నామరూపాలు లేనట్లు ఉందని, దీనిని తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రణయ్ రాజ్, కరుణాకర్, శ్రీకాంత్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి కుంట్ల పాఠశాల ఉపాధ్యాయుల దాతృత్వ



**తొర్రూరు /దంతాలపల్లి, డిసెంబర్ 6 (జనం సాక్షి)** :జడ్.పి.హెచ్.ఎస్ కుమ్మరి కుంట్ల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అయిత వినయ్ విద్యార్థి తండ్రి అయిత వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించినాడు. అతని తల్లి మతి స్థిమితం లేక రెండు సంవత్సరాల క్రితం ఇంటి నుండి వెళ్లిపోయింది. అతనికి నాలుగు సంవత్సరాల తమ్ముడు కూడా ఉన్నాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున జడ్.పి.హెచ్.ఎస్ కుమ్మరి కుంట్ల పాఠశాల ఉపాధ్యాయ బ ృందము పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి భవిష్యత్తులో విద్యార్థి చదువుకు ఏ విధమైన సహాయ సహకారాలు అందించడానికి మేమున్నామని పాఠశాల ఉపాధ్యాయ బ ృందము తెలిపినారు. దీనికి వారి బంధుమిత్రులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాజయ్య, సీనియర్ ఉపాధ్యాయులు హర్షవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులు రమేష్, యాక మల్లయ్య, రజినీకాంత్, వెంకన్న, రామ్మూర్తి మొదలగువారు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**పెద్దవంగర డిసెంబర్ 06(జనం సాక్షి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.మాజీ పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ మరియు మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ కుమార్, ఈ కార్యక్రమంలో రాము, గద్దల వెంకన్న, చిలుక సంజీవ పస్తాల వెంకటయ్య, ఏదునూరి సమ్మయ్య ఏదునూరి లక్ష్మయ్య కూతురు అనుదీప్,తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో శాంతి భద్రత కోసమే ఫ్లాగ్ మార్చ్

## బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్



**బెల్లంపల్లి, డిసెంబర్ 6, (జనంసాక్షి)**గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రవెల్లి, చాకెపల్లి, బుదాఖుర్ద గ్రామాలలో శనివారం ఎస్సై రామక ృష? ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పాల్గొని, అధికారులు, సిబ్బంది తో కలిసి ముఖ్యమైన రహదారులు, గ్రామాలలోని వాడలలో పోలీసు బ ృందాలు నడుచుకుంటూ ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందనే నమ్మకం, చట్టం శాంతి భద్రతపై భరోసా కల్పించారు. ఎన్నికల సందరరేగా ఎలాంటి అక్రమాలు, డబ్బు పంపిణీలు, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి వంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రత కాపాడేందుకు ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్, పెట్రోలింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఓటు విలువైనదని, ప్రజలు స్వేఛగా వారి ఓటు వేయడానికి అన్ని రకాల పటిష్టమైన భద్రత పరమైన బందోబస్త్ ఏర్పాటు చేస్తామన్నారు. శాంతియుత ఎన్నికలే పోలీసుల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ టౌన్ సీఐ శ్రీనివాసరావు,బెల్లంపల్లి 1టౌన్, 2 టౌన్, నెన్నెల ఎస్సై ప్రసాద్ తాళ్ళ గురిజాల ఎస్సై , 40 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**డిసెంబర్ 06(జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, సింగరేణి సిహెచ్పీ వద్ద నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా అంబేద్కర్ చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ జంగం కళ, నాయకులు గాండ్ల సమ్మయ్య, శ్యామ్ గౌడ్, యాకుబ్ అలీ, శ్రీను, సంగ రవి, రామన్న, మహిళా నాయకురాళ్ళు పుష్ప, దీప, శారద, రాజేశ్వరి పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

# బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్06,(జనంసాక్షి)** . బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి ని పురస్కరించుకుని శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, జిల్ల బిజెవైఎమ్ అధ్యక్షులు ఒడిసెల అర్జున్ తో పాటు పట్టణ మండల నాయకుల తదితరులు పాల్గొన్నారు.



## సారంగాపూర్ మాజీ ఎంపీటీసీ మళ్లీ హస్తం గూటికి

**సారంగాపూర్, డిసెంబర్ 06(జనం సాక్షి)** : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని సారంగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ సామల పద్మ, వీరయ్య, 9వ వార్డు సభ్యుడు దేవి సుధాకర్‌తో పాటు సుమారు 300 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. సారంగాపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పీటీసీ సభ్యులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పి వారికి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో కలిసికట్టు పనిచేసే విధానం నమ్మకాన్ని కలిగించిందని, అందుకే పార్టీ మార్గదర్శకత్వంలో పని చేయాలని నిర్ణయించుకున్నామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ్, సారంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లోజు నర్సయ్య, ఓలత్రి నారాయణ రెడ్డి, కోర్వ నవీన్ రెడ్డి, డీలర్ నారాయణ రెడ్డి, కండెల భూమన్న, దేవి ముత్యం తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలపై రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

**సీఐ వెంకటేశ్వర్లు**

**మహదేవాపూర్ (జనంసాక్షి) :** సోషల్ మీడియా లపై రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 17న నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో శనివారం రోజున బెగుళూర్ గ్రామ ప్రజల సమక్షములో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిఐ వెంకటేశ్వర్లు ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈనెల 17న నిర్వహించనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, స్వేచ్ఛ యుత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని గ్రామ ప్రజలకు సూచించారు. అలాగే ఎన్నికల సమయములో వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, సోషల్ మీడియా లపై రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇన్స్టాగ్రామ్, మొదలైన సోషల్ మీడియా వేదికల్లో ఒక వర్గం మీద మరొక వర్గం రెచ్చగొట్టే ద్వేశపూరిత, వర్గ వైషమ్యాలు రేకేతించే వాక్యాలు, పోస్టులు, వీడియోలు పెడితే పెట్టిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అదే విధంగా వాట్సాప్ గ్రూప్స్ లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ల పై కూడా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## బాల్య మిత్రునికి చేయూతగా 60 వేలు అందజేత

**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 06 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గ్రామానికి చెంది న అక్కెనపల్లి హరిబాబు ఇటీవల మృతి చెందారు. శనివారం తాటికొండ గ్రామానికి చెందిన 1997-98 పదవ తరగతి విద్యార్థులు తమ బాల్య మిత్రుడు అక్కనపల్లి హరిబాబు ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిననేపథ్యంలో ఆయన కుటుంబా నికి బాల్య మిత్రులు ఆర్థిక సహాయం అందించారు. సేకరించిన మొత్తా న్ని హరిబాబు తనయుడు అక్కనపల్లి ఉదయ్ చెల్లి పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో 60 వేలు జమ చేసి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాయిలు, అమ్మాయిలు సంతృప్తికరంగా, తమకు సాధ్యమైనంతగా ఆర్థిక సహకారం అందించారు. ఈ ఉదాత్త కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈకార్యక్రమంలో అక్కెనపల్లి రాజేందర్,రవ్వ సంతోష్, నారబోయిన శ్రీనివాస్, చోక్కం వెంకటేష్, కోరుకొప్పుల మహేందర్, వడ్లకొండ గణేష్, గట్ల మహేందర్ రెడ్డి, పూల గణేష్, భాస్కర్, నలిమెల సురేష్, కుంభోజ్ అశోక్,ఐలోని శ్రీనివాసులు,ఏదునూరి కుమారస్వామి, మైనంపల్లి భాస్కర్, కూరపాటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద వంగరలో కాంగ్రెస్ పార్టీ జోరు...








పెద్దవంగర డిసెంబర్ 06(జనం సాక్షి )తెలంగాణ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా రెండో విడత శనివారం పెద్ద వంగర మండలంలో ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవంగా . ఐదు స్థానాలు కాంగ్రెస్ పార్టీ ఒక స్థానం బిఆర్ఎస్ పార్టీ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుమాధవ్ మాట్లాడుతూ.. ఏకగ్రీవంగా ఎంపికైన సర్పంచ్ స్థానాలకు బొత్తల్ తండా జాటోత్ కల్పన వెంకన్న, కంద్య తండా, ధరావత్ శంకర్, జయరాం తండా బానోత్ విజయ సోమన్న, ఒప్పు తండా, ధరవత్ వినోద్, రామోజీ తండా గుగులోతు మాలిక, టిక్యా తండా గుగులోతు దివ్యభారతి,మరియు వార్డు సభ్యుల 24 స్థానాలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు తెలిపారు. మరియు మిగిలిన 20 సర్పంచ్, మరియు 174 వార్డు సభ్యులు స్థానాలు పోటీలో ఉన్నాయని తెలిపారు. ఎలక్షన్కు అందరూ సహకరించాలని ఎంపీడీవో కోరారు..

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



**కాసిపేట డిసెంబర్ 6 (జనం సాక్షి ) :** దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడీతండా (డి) గ్రామ శివారులోని గుడుంబా స్థావరాల పై శనివారం దేవాపూర్ ఎస్ ఐ గంగారాం సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నారని తెలుసుకొని 1500 వందల లీటర్ల బెల్లం పానకంతో పాటు సామగ్రి ధ్వంసం చేశారు. అనంతరం గ్రామస్థులతో కలసి మాట్లాడారు.. గ్రామంలో గుడుంబా తయారు చేసిన విక్రయించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళి



చెన్నారావుపేటలో నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న



శాయంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి



స్టేషన్ ఘన్‌పూర్ పరిధి చిల్పూర్ మండలంలో నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలో నివాళి అర్పిస్తున్న నాయకులు



ఏటూరు నాగారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాల మహానాడు నాయకులు



నేరెడిగొండ మండల కేంద్రంలో నివాళి అర్పిస్తున్న మాదిగ సంఘు: నాయకులు



బెల్లంపల్లిలో అన్ని పార్టీలు సంఘూలు అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి వినమ్ర నివాళులు



## వికాస్ పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే వేడుకలు

**తొర్రూరు , డిసెంబర్ 6 (జనం సాక్షి) :** తొర్రూరు డివిజన్ లోని వెలికట్ట శివారులో ఉన్న వికాస్ హై స్కూల్ లో శనివారం ఫ్రూట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మామిడి ,ఆపిల్, పైనాపిల్, గ్రేప్స్, సీతాఫలం, సపోటా, డ్రాగన్ ఫ్రూట్, బత్తాయి ,నేరేడు వంటి అనేక రకాల పండ్లను, పండ్ల ఆకృతులను చేసి ప్రదర్శించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతిరోజు పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, సీజనల్ గా లభించే పండ్లను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ప్రతి పండులో రకరకాల పోషకాలు విటమిన్లు మనిషికి అందుతాయని తెలిపారు. ప్రస్తుత హడావుడి జీవన విధానంలో ఫలాలు మనకు ఎంతో అవసరమని వాటిలో ఉండే విటమిన్లు, ఫైబర్స్ మనకు ఎంతగానో ఆరోగ్యాన్ని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీ రెడ్డి, శ్రీలత, ప్రిన్సిపాల్ బండి నాగరాజు, వేణుమాధవ్, వైస్ ప్రిన్సిపాల్ వెలిశాల రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలి

**ఎంఈఓ గడ్డి శ్రీనివాస్**



**ములుగు ప్రతి నిధి- తాడ్వాయి, డిసెంబర్ 06 (జనంసాక్షి) :** కేజీబీవీ తాడ్వాయి పాఠశాల లో షీ టీం మరియు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు విద్యార్థిను లకు డిజిటల్ అరెస్ట్ సోషల్ మీడియా అవేర్నెస్ మరియు చైల్డ్ మ్యారేజ్ వంటి అంశాలు పైన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎంఈఓ గడ్డి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, విద్యార్థినులు జీవితం లో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. తల్లితండ్రులు మిమ్మల్ని ప్రాణంగా ప్రేమిస్తున్నారని, ఎటువంటి ఆకర్షణలకు లొంగిపోవద్దని పేరెంట్స్ కీ మంచి పేరు తేకపోయినా పర్వాలేదు కానీ ఉన్నపేరు చెడగొట్టవద్దు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పుష్ప నీలా, షీ టీం కానిస్టేబుల్ శిరీష, సఖీ/ భవిత సెంటర్ నిర్వాహకులు స్వర్ణలత, తిరుమల, ఉషారాణి, ఉపాధ్యాయులు అనిత, పరహనా, లావణ్య, శ్రీలత, భాగ్యలక్ష్మి, శారదా, రాణి, సంజీవ రాణి, సుజాత, సుహాసిని, నాగమ్మ, సంధ్యారాణి, సౌజన్య, మంజుల, సుమలత, వనిత బోధనేతర సిబ్బంది రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులను ఎత్తివేయండి..

**సిపిఐ తొర్రూరు మండల సమితి.**

తొర్రూరు , డిసెంబర్ 6 ,( జనం సాక్షి ) : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో గోపాలగిరి రోడ్డుకు వెళ్లే దారిలో నిర్మించిన దాదాపు 280 డబల్ బెడ్ రూమ్ ఇళ్లను గత ప్రభుత్వం నిర్మించి పంచలేదు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న కూడా, ఈ ప్రభుత్వం ఆ ఇళ్లను అర్హులైన పేదలకు పంచలేదు. అర్హులైన పేదలకు పంచాలని పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ నాయకుల మీద పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న కమ్యూనిస్టుల మీద కేసులు పెడితే, పోరాటం ఆగదు. ఇప్పటికైనా భే షరతుగా కేసును ఉపసంహరించుకొని, అర్హులైన కుటుంబాలకి, న్యాయంగా పేద వర్గాలకి, ఆ డబల్ బెడ్రూములు పంచాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్న ది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మను, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఓమ బిక్షపతి సంయుక్తంగా ఈ ప్రకటన విడుదల చేయడం జరిగింది.